సాక్షి జగిత్యాల

గురువారం : 26 : జనవరి : 2023



గోదావరినదిలో స్నానాలు

ధర్మపురి: పవిత్ర గోదావరి నదిలో బుధవారం భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. గంగమ్మ, గౌరమ్మకు పూజలు చేశారు.



కలెక్టర్‌కు సన్మానం

మెట్‌పల్లి: ఉత్తమ ఎన్నికల అధికారిగా ఎంపికైన భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ అనుదీప్‌ను టీఆర్‌ఎస్ నాయకులు సన్మానించారు.

గరిష్ఠం/కనిష్ఠం
31.0/16.0

వాతావరణం

వాతావరణం పొడిగా ఉంటుంది. పగటిపూట ఎండగా ఉంటుంది. సాయంత్రం చలితీవ్రత పెరిగే అవకాశం ఉంది.

పోలీసు బాస్‌ల బదిలీ

- కరీంనగర్ సీపీగా సుబ్బారాయుడు
- రామగుండంకు రెమా రాజేశ్వరి
- సిరిసిల్లకు అఖిల్‌మహాజన్
- జగిత్యాలకు భాస్కర్
- పెద్దపల్లి డీసీపీగా గైక్వాడ్ వైభవ్
- మంచిర్యాల డీసీపీగా కేకన్ సుధీర్



సుబ్బారాయుడు, రెమా రాజేశ్వరి, అఖిల్ మహాజన్, భాస్కర్, గైక్వాడ్ వైభవ్, కేకన్ సుధీర్

సాక్షిప్రతినిధి, కరీంనగర్: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పోలీసు బాస్‌లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కరీంనగర్ సీపీగా సుబ్బారాయుడును నియమించారు. ఇక్కడి సీపీ సత్యనారాయణను రాచకొండ జాయింట్ కమిషనర్‌గా బదిలీ చేశారు. రామగుండం సీపీగా రెమా రాజేశ్వరిని నియమితులయ్యారు. ఇక్కడి సీపీ చంద్రశేఖర్‌రెడ్డిని ఇటీవల ఐజీగా హైదరాబాద్‌కు బదిలీ చేశారు. రామగుండం అడ్మిన్ డీసీపీ అఖిల్‌మహాజన్‌ను సిరిసిల్ల జిల్లా ఎస్పీగా నియమించారు. రాజన్నసిరిసిల్ల ఎస్పీ రాహుల్‌హెగ్డే హైదరాబాద్ ట్రాఫిక్‌కు బదిలీ అయ్యారు. పెద్దపల్లి ఇన్‌చార్జి డీసీపీ చెన్నూరి రూపేశ్‌ను హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్‌కు పంపారు. మంచిర్యాల డీసీపీగా గైక్వాడ్ వైభవ్‌ను నియమించారు. జగిత్యాల ఎస్పీగా ఉన్న సింధూశర్మను టీఎస్‌ఎస్పీ మామునూరు(వరంగల్) క్యాంపునకు బదిలీ చేశారు. ఆమె స్థానంలో ఎ.భాస్కర్‌కు ఎస్పీగా పోస్టింగ్ ఇచ్చారు.

సంజయ్ వర్సెస్ శ్రావణి

జగిత్యాల బీఆర్‌ఎస్‌లో భగ్గుమన్న విభేదాలు

- వేధింపులు తాళలేక రాజీనామా: శ్రావణి
- ఆ ఆరోపణలతో సంబంధం లేదు: ఎమ్మెల్యే
- అవిశ్వాసానికి ముందే చైర్‌పర్సన్ రాజీనామా
- జగిత్యాల మున్సిపల్ రాజకీయ ఉత్కంఠకు తెర



నీకో దండం ఎమ్మెల్యే అంటూ రోదిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రావణి

సాక్షి ప్రతినిధి, కరీంనగర్/జగిత్యాల: జగిత్యాల మున్సిపల్ అవిశ్వాస డ్రామాకు తెరపడింది. వారంరోజులుగా నివురుగప్పిన నిప్పులా సాగుతున్న రాజకీయ ఉత్కంఠకు మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి రాజీనామాతో తెరపడింది. కౌన్సిల్‌లో తనకు వ్యతిరేకంగా 27 మంది కౌన్సిలర్లు తిరుగుబాటు చేయడం, ఎమ్మెల్యేతో విభేదాలు తారాస్థాయికి చేరడంతో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రావణి రాజీనామా చేశారు. మూడేళ్లపాటు ఆయన వేధింపులు మౌనంగా భరించిన తాను.. ఇక భరించడం తన వల్ల కాదని, అందుకే తప్పుకుంటానని విలేకరుల సమావేశంలో కన్నీటి పర్యంతమవడం ఒక్క జగిత్యాలలోనే కాదు.. రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ కాకరేపుతోంది. మంగళవారం జగిత్యాల జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్సీ రమణ సైతం చైర్‌పర్సన్‌తో సమావేశమయ్యారు. ఆ సమావేశంలో ఏం జరిగిందో ఏమో కానీ బుధవారం చైర్‌పర్సన్ శ్రావణి ఆకస్మికంగా సంచలన నిర్ణయం తీసుకున్నారు. తొలుత అంతా అవిశ్వాసానికి మొగ్గు చూపుతున్నారని అనుకున్నా.. శ్రావణి అందరి అంచనాలు తలకిందులు చేస్తూ.. రాజీనామా చేయడం జిల్లా రాజకీయాల్లో సంచలనం రేపింది.

20 గంటల్లోనే మారిన పరిణామాలు..!

అవిశ్వాసం పెట్టాలని కౌన్సిలర్లు ఇచ్చిన లేఖలు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్.. జిల్లా మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. ఇదేవిషయంపై మంగళవారం సాయంత్రం 6 గంటల సమయంలో జగిత్యాలలోని పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్సీ రమణ, చైర్‌పర్సన్ భోగ శ్రావణితో సమావేశమయ్యారు. ఎన్నికలు రాబోతున్న తరుణంలో అవిశ్వాసాలు కూడదని పైనుంచి అధిష్టానం వారించినట్లు చర్చ జరిగినట్లు సమాచారం. ఈ మొత్తం వ్యవహారం టీకప్పులో తుపానుగా సమసిపోతుందని అంతా భావించారు. ఈ తరుణంలో బుధవారం మధ్యాహ్నానికి పరిస్థితులు తారుమారయ్యాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి బుధవారం ఉదయం జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్సీ రమణతో సమావేశమవడం, ఆ వెంటనే మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఎమ్మెల్యేపై తీవ్ర ఆరోపణలు చేస్తూ రాజీనామా చేయడం జగిత్యాలలో చర్చనీయాంశంగా మారింది. కేవలం 20 గంటల వ్యవధిలో జిల్లా రాజకీయాలు పూర్తిగా మారిపోయాయి.

అధిష్టానం వైపే అందరి చూపు..!

బుధవారం చైర్‌పర్సన్ శ్రావణి తన పదవికి రాజీనామా చేస్తూ లేఖ రాయడంతో అందరి చూపు అధిష్టానం వైపే మళ్లింది. రాజీనామాకు ముందు శ్రావణి జిల్లా మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే, కౌన్సిలర్లకు తన నిర్ణయాన్ని తెలియజేశారా? లేక ఆమె ఆకస్మికంగా నిర్ణయం తీసుకున్నారా? అన్న విషయంలో ఇంకా స్పష్టత రాలేదు. ఈ నేపథ్యంలో శ్రావణి రాజీనామా ఆమోదం పొందుతుందా? లేక వీరిద్దరి మధ్య సయోధ్య కుదిర్చేందుకు చొరవ తీసుకుంటుందా? అన్న విషయంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

శ్రావణి వ్యూహాత్మక దాడి..!

భోగ శ్రావణి జగిత్యాల జిల్లా ఎమ్మెల్యేపై చేసిన ఆరోపణలు తీవ్ర సంచలనం రేపుతున్నాయి. ఎమ్మెల్సీ కవిత ఆశీస్సులతో చైర్‌పర్సన్ అయ్యాననే అక్కసుతో మూడేళ్లుగా వేధిస్తున్నారని బహిరంగంగానే మండిపడ్డారు. తనను పదవిలో కొనసాగించడం ఆయనకు ఇష్టం లేకనే కౌన్సిలర్లను ఇంటికి పిలిపించి బెదిరించారన్నారు. తనకు వ్యతిరేకంగా జరుగుతున్న అవిశ్వాసాన్ని తట్టుకోలేక మనస్తాపంతో రాజీనామా చేస్తున్నాని శ్రావణి చెప్పారు. ఓవైపు మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవితల ఆశీస్సులు ఉన్నాయని తెలిసే తనపై ఎమ్మెల్యే వేధింపులకు పాల్పడటం బీఆర్‌ఎస్ పార్టీలో కొత్త చర్చకు దారితీసింది. బీసీ మహిళను అయినందుకే తనను హేళన చేశారని, అయినా కేటీఆర్, కవితల కోసం ఇంతకాలం భరించానని వివరించారు. ఈ విషయంలో శ్రావణి తాను పార్టీకి వ్యతిరేకం కాదని, అధిష్టానం కూడా తన వెంటే ఉందని, కేవలం ఎమ్మెల్యే వేధింపులు భరించలేకనే తాను పదవిని వీడుతున్నానని వ్యూహాత్మకంగా చెప్పకనే చెప్పారు. అయితే.. శ్రావణి రాజీనామా వ్యవహారంతో తనకెలాంటి సంబంధం లేదని ఎమ్మెల్యే స్పష్టంచేయడం పార్టీ అభిమానుల్లో గందరగోళానికి దారితీసింది.

రాజీనామాతో ఉలిక్కిపాటు!

రాజీనామా చేస్తూ చైర్‌పర్సన్ భోగ శ్రావణి కలెక్టర్‌కు లేఖ పంపించడంతో అంతా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. పదవి నుంచి దిగే అవకాశాలు లేకున్నా రాజీనామా చేయడంతో ఈ అంశం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. దీని వెనుక ఏవైనా రాజకీయ వ్యూహం ఉందా, లేక పార్టీలో ఇమడలేకనే రాజీనామా చేశారా? అన్న విషయంలో జిల్లా బీఆర్‌ఎస్ పార్టీలో జోరుగా చర్చ నడుస్తోంది.



రాజీనామా లేఖ

సింపతి కోసమే ఏడ్పు!



మాట్లాడుతున్న కౌన్సిలర్లు

జగిత్యాల: బీఆర్‌ఎస్‌కు చెందిన మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నారని, అందుకోసమే బీజేపీలోకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, ఈవిషయాన్ని ఆదినుంచీ తాము చెబుతున్నామని పలువురు కౌన్సిలర్లు ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే టికెట్ కోసం బీజేపీ అగ్రనాయకులతో శ్రావణి మంతనాలు జరిపారని అన్నారు. ఒకవైపు ఆమె భర్త, మరోవైపు ఆమె మామ బల్దియా పాలనలో ఆధిపత్యం కొనసాగిస్తున్నారని ధ్వజమెత్తారు. బల్దియాలో పార్టీని అప్రతిష్టపాలు చేసి.. ఎమ్మెల్యేపై అనవసర ఆరోపణలు చేస్తూ.. రాజీనామాకు పూనుకున్నారని మండిపడ్డారు. ఆమె దొంగ ఏడ్పు సింపతి కోసమేనని విమర్శించారు. ఆమె రాజీనామా వెనుక ఎంపీ ఉన్నారని ఆరోపించారు. మీడియా కంటే ముందే ఎంపీ అర్వింద్ అధికారిక ఫేస్‌బుక్‌లో లైవ్ ఎందుకు వస్తుందని వారు ప్రశ్నించారు. భోగ శ్రావణి బీజేపీలోకి వెళ్తే బీఆర్‌ఎస్‌కు వచ్చే నష్టం ఏమీ లేదని వారు పేర్కొన్నారు. పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

నేడు ధర్మపురిలో వసంత పంచమి వేడుకలు

ధర్మపురి: ధర్మపురి శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో గురువారం వసంత పంచమి వేడుకలు నిర్వహిస్తామని ఆలయ ఈవో శ్రీనివాస్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఏర్పాట్లు పూర్తిచేశామని ఆయన పేర్కొన్నారు.

దేశానికి అన్నం పెట్టే స్థాయిలో తెలంగాణ



జగిత్యాలరూరల్: దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ చేరుకుందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత అన్నారు. పొలాస గ్రామంలో చేపట్టిన 100 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ఎరువుల గోదాము, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఎంపీపీ పాలెపు రాజేంద్రప్రసాద్, సింగిల్‌విండో చైర్మన్ మహిపాల్‌రెడ్డి, సర్పంచ్ భారతి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నక్కల రాధ పాల్గొన్నారు.

జైలు జీవితం ఓ గుణపాఠం



జగిత్యాలజోన్: ఖైదీలకు జైలు జీవితం ఓ గుణపాఠం కావాలని జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి, సబ్ జడ్జి ప్రసాద్ అన్నారు. జగిత్యాల స్పెషల్ సబ్ జైలులో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ, తెలిసో, తెలియకో తప్పులు చేసి జైలుకు వచ్చారని, సత్ప్రవర్తనతో బయటి ప్రపంచంలోకి వెళ్లాలని సూచించారు. న్యాయవాదిని నియమించుకునే స్థోమతలేని వారికి న్యాయ సేవా సంస్థ ద్వారా ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని చెప్పారు. జైలర్ మొగిలేశ్, హెడ్ వార్డర్ మజారొద్దీన్, వార్డర్లు నరేశ్, శ్రీనివాస్, రవీందర్, శేషగిరి పాల్గొన్నారు.

కంటి వెలుగు కేంద్రం తనిఖీ

కథలాపూర్(వేములవాడ): దూలూర్ గ్రామంలో చేపట్టిన కంటివెలుగు కేంద్రాన్ని జిల్లా వైద్య శాఖ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ సమియొద్దీన్ బుధవారం తనిఖీ చేశారు. ఇప్పటిదాకా 762 మందిని పరీక్షించి 87 మందికి రీడింగ్ గ్లాసులు అందించామని తెలిపారు. వైద్యాధికారి సురేంద్ర, సూపర్‌వైజర్ రామ్మోహన్ పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగు పర్చాలి

జగిత్యాల: జిల్లా కేంద్రంలో పారిశుధ్యం మెరుగుపర్చాలని అదనపు కలెక్టర్ మకరంద్ సూచించారు. బుధవారం 42వ వార్డులో డ్రైయినేజీలు, శానిటేషన్ పనులను పరిశీలించారు. టవర్ సర్కిల్ నుంచి గంగనాల వరకు పూర్తిస్థాయిలో శానిటేషన్ చేయాలని ఆదేశించారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లావాసులు వివిధ రంగాల్లో దేశభక్తి చాటుతున్నారు. స్వాతంత్ర్య, గణతంత్ర, రాష్ట్ర అవతరణ దినోత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన నేతన్నలు జాతీయ జెండాలు తయారు చేస్తుండగా.. ఆ త్రివర్ణ పతాకాలు దేశవ్యాప్తంగా రెపరెపలాడుతున్నాయి. పలువురు సైన్యంలో చేరి దేశాన్ని కంటికి రెప్పలా కాపాడుతుండగా.. నేటి యువతరం సైతం దేశ సేవ చేసేందుకు ఆసక్తి చూపుతోంది. పలు గ్రామాల్లో నిత్య జనగణమన కార్యక్రమం నిర్వహిస్తూ ప్రజల్లో భేదాభిప్రాయాలు లేకుండా చైతన్యం నింపుతున్నారు. విద్యార్థులు, యువత రాజ్యాంగంపై అవగాహన పెంచుకుంటూ ముందుకు సాగుతున్నారు. నేడు గణతంత్ర దినోత్సవం సందర్భంగా కథనం..

గణకీర్తి

దేశభక్తి చాటుతున్న ఉమ్మడి జిల్లావాసులు

- స్వాతంత్ర్య, గణతంత్ర వేడుకలకు నేతన్నల జెండా తయారీ
- దేశ సేవలో తరిస్తున్న పలువురు సైనికులు
- పలు చోట్ల నిత్య జనగణమనతో ప్రజల్లో చైతన్యం
- రాజ్యాంగంపై అవగాహన పెంచుకుంటున్న యువత
- నేడు గణతంత్ర దినోత్సవం



జగిత్యాల కలెక్టరేట్ ఎదుట రిహార్సల్స్ చేస్తున్న పోలీసులు

ముందే ఆర్డర్లు వస్తాయి



జాతీయ జెండాల ఆర్డర్లు ముందే వస్తాయి. నెల రోజుల కిందటే చాలా జెండాలను సరఫరా చేశాం. సిరిసిల్లలో తయారయ్యే జెండాలు దేశవ్యాప్తంగా సరఫరా అవుతాయి. గత జూలైలో ఐదు లక్షల జెండాలు సరఫరా చేశాను. ఏడాది పొడవునా ఏదో జెండాల ఆర్డర్లు వస్తుంటాయి. – ద్యావనపల్లి మురళి, వ్యాపారి, సిరిసిల్ల

నిత్యజనగణమన స్ఫూర్తి

- కట్లకుంటలో 1,891 రోజులు పూర్తి



కట్లకుంటలో నిత్య జనగణమన

కోరుట్ల/మేడిపల్లి: గణతంత్ర స్ఫూర్తి.. నిత్యజనగణమన రూపంలో మేడిపల్లి మండలం కట్లకుంటలో 1,891 రోజులుగా కొనసాగుతోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో సీఐ ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నిత్యజనగణమన ఆదర్శంగా తీసుకున్న కట్లకుంట్ల గ్రామానికి చెందిన భారత్ యూత్ ఆధ్వర్యంలో 2017 నవంబర్ 21న ప్రారంభించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు నిత్య జనగణమన కార్యక్రమం రోజూ ఉదయం 9 గంటలకు కొనసాగుతోంది. మొదట భారత్ యూత్ ఆధ్వర్యంలో కొనసాగిన కార్యక్రమం ప్రస్తుతం గ్రామస్తులందరీ భాగస్వామ్యంతో విజయవంతగా సాగుతోంది. గణతంత్ర స్ఫూర్తిని విడవకుండా గ్రామస్తులు లాక్‌డౌన్ సమయంలోనూ కొనసాగించడం విశేషం. నిత్య జనగణమనకు 2వేల రోజులు పూర్తయిన రోజున ప్రముఖులను ఆహ్వానించి భారీ ఎత్తున కార్యక్రమం నిర్వహిస్తామని సర్పంచ్ గడ్డం నారాయణరెడ్డి, నిత్య జనగణమన ఇన్‌చార్జి నందు తెలిపారు.

నేతన్నల 'జెండా' వందనం!



జెండాలు కట్ చేస్తున్న మహిళలు

సిరిసిల్ల: వస్త్రోత్పత్తి ఖిల్లా.. సిరిసిల్ల. ఇక్కడ ఉత్పత్తి అయ్యే బట్టతో జాతీయ జెండాలు(త్రివర్ణ పతాకాలు) తయారవుతున్నాయి. జాతీయ జెండాలు తయారు చేస్తున్న నేతన్నలకు ఉపాధి మెండుగా ఉంటుంది. సిరిసిల్లలో ఉత్పత్తి అయిన వస్త్రాన్ని ప్రాసెసింగ్ చేసి.. మూడు రంగుల్లో ప్రింటింగ్ చేయిస్తారు. ఆ బట్టను జెండాల సైజును బట్టి మిషన్‌పై మహిళలు కుడుతారు. ఎగుర వేసేందుకు సిద్ధంగా ఉన్న జెండాలను ఎగుమతి చేస్తారు.

కలిసొచ్చిన 'స్వాతంత్ర్య' సంబురాలు

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా దేశభక్తిని ద్విగుణీకృతం చేసేలా.. మహనీయుల త్యాగాలను నేటి తరానికి తెలిపేలా ప్రతీ ఇంటిపై జాతీయ జెండాలను ఎగుర వేయాలని ఇటీవల ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో సిరిసిల్ల నేతన్నలకు చేతినిండా పనిదొరికింది. 2022 ఆగస్టు 15వ తేదీకి నెల రోజుల ముందే జాతీయ జెండాల ఆర్డర్లు రావడంతో ఉపాధి లభించింది. రాష్ట్ర వ్యాప్తంగా పక్షం రోజులపాటు స్వాతంత్ర్య వజ్రోత్సవ ద్విసప్తాహ కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం 1.20 కోట్ల జాతీయ జెండాలను కొనుగోలు చేసింది. ఒక్కో జెండా సైజును బట్టి రూ.50 నుంచి రూ.200 వరకు అమ్ముతారు. మహిళలు జెండాలు కుడుతూ.. కట్ చేస్తూ.. ప్యాకింగ్ చేస్తూ.. ఉపాధి పొందుతున్నారు.

భారీ తిరంగా ర్యాలీ

కరీంనగర్: ఏబీవీపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం భారీ జాతీయ జెండాతో (370 మీటర్లు) కోర్టు చౌరస్తా నుంచి రఘునందన్ విగ్రహం వరకు దాదాపు 1,200 మంది విద్యార్థులతో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఏబీవీపీ పూర్వ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచకొండ గిరిబాబు, జాతీయ కార్యవర్గ సభ్యులు రాజు సాగర్ ర్యాలీ ప్రారంభించారు. కుల, మత, లింగ వర్ణ వివక్ష లేకుండా ప్రజలందరికీ ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో కల్పించారని, ప్రతీ పౌరుడు హక్కులను ఉపయోగించుకుంటూ, బాధ్యతలను విస్మరించకుండా దేశసేవకు, దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. గణతంత్ర దినోత్సవం అంటే కేవలం జెండా ఆవిష్కరణ చేసి మిఠాయి తినడం కాదని, రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవం కుల, మత, వర్ణ, ప్రాంత భేదాలు లేకుండా ప్రతీ పౌరుడు నిర్వహించుకునే పెద్ద జెండా పండుగ అన్నారు. జిల్లా సంఘటన కార్యదర్శి దేవేందర్, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ మల్యాల రాకేష్, పూసాల విష్ణు, బామండ్ల నందు, ప్రవళిక, చందన, శ్రీవర్ధన్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటుహక్కుపై అవగాహన అవసరం



ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ రవి

జగిత్యాల: ఓటుహక్కుపై ప్రతిఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ రవి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా సమీక్ష సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ, 18 ఏళ్ల వయసు నిండిన ప్రతిఒక్కరూ జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. రాజ్యాంగం కల్పించిన హక్కు అని, దీని గురించి వివరించాలని సూచించారు. కాలేజీలు, యూనివర్సిటీల్లో ప్రచారం కల్పించాలని చెప్పారు. ఓటరు కార్డు ఉద్యోగాలకు, లైసెన్స్‌లకు తప్పనిసరి అవసరం ఉంటుందని, ప్రస్తుతం ఒక సంవత్సరంలో నాలుగుసార్లు ఓటరుగా పేరు నమోదు చేస్తున్నామని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి వీరయ్య, అదనపు కలెక్టర్లు మకరంద్, లత, ఆర్డీవో మాధురి పాల్గొన్నారు.

అటవీ ప్రాంతాల్లో కొండముచ్చులు



అటవీప్రాంతంలో కనిపించిన కొండముచ్చులు

సారంగాపూర్(జగిత్యాల): అటవీ ప్రాంతాల్లో కొండ ముచ్చులు కనిపిస్తున్నాయి. అటవీ సమీప గ్రామాల్లో కోతుల సంఖ్య విపరీతంగా పెరిగిపోవడం, పంటలు ధ్వంసం చేయడం, ఇళ్లలోకి చేరి నానాహంగామా చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీటికోసం గ్రామాల్లో మంకీఫుడ్ కోర్టులు ఏర్పాటు చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. కానీ, అటవీ ప్రాంతాల్లో కొన్నిరోజులుగా దాదాపు 50వరకు కొండ ముచ్చులు దర్శనమిస్తున్నాయి. తద్వారా సమీప గ్రామాల్లోకి కోతులు వచ్చే అవకాశం లేదని భావిస్తున్నారు. అయితే, కొండముచ్చులకు ఎలాంటి ప్రాణహాని జరగకుండా వేటగాళ్లను కట్టడి చేయాలని అటవీశాఖ సెక్షన్ అధికారి మహేశ్ గ్రామస్తులకు సూచించారు.

కోటిలింగాలలో నవల ఆవిష్కరణ

వెల్గటూర్(ధర్మపురి): శాతవాహన కాలంనాటి చారిత్రక విశేషాలు, సంస్కృతి, చరిత్రపై ప్రచురితమైన నవలను బుధవారం శాతవాహనుల తొలి రాజధాని కోటిలింగాల క్షేత్రంలో మాజీ ఎమ్మెల్సీ సంతోష్‌కుమార్ ఆవిష్కరించారు. నవలా రచయిత సరిపల్లి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మహా జనపథాల్లో ఒకటైన దక్షిణ జనపథం అగ్రభాగాన ఉన్న అశ్మక రాజ్యం రాజధాని కోటిలింగాల అని, ప్రథమ నందుడు అశ్మక రాజ్యంపై దండెత్తి కోటిలింగాలను నాశనం చేశాడన్నారు. కోటిలింగాల చరిత్రపై అనేక పరిశోధనలు చేశామన్నారు. అంతగొప్ప చరిత్ర కలిగిన శాతవాహనుల గురించి ప్రపంచానికి తెలియజేయాలని నిర్ణయించామన్నారు. అందుకే ఈ చరిత్రను ఆమ్రపాలి, అమ్మడు, కడలివెన్నెల, వధూటిగా నాలుగు విభాగాల నవలలుగా రాసినట్లు ఆయన చెప్పారు. పలువురు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్లలో విద్యార్థుల ర్యాలీ



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

కోరుట్ల: పట్టణంలోని జాతీయ రహదారిపై ఏబీవీపీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం 300 మీటర్ల పొడువుతో ఉన్న జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ నిర్వహించారు. నందీచౌరస్తా నుంచి కార్గిల్ చౌరస్తా మీదుగా బస్టాండ్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా విస్తారక్ నవీన్, నాయకులు రాపాక సాయికుమార్, మాడవేని సునీల్, పవన్, సంజీవ్,రాజు, తరుణ్, ప్రణయ్, ఆదిత్య, వినయ్, సూరజ్ పాల్గొన్నారు.

సాక్షి జగిత్యాల

గురువారం । 26 । జనవరి । 2023



గోదావరినదిలో స్నానాలు

ధర్మపురి: పవిత్ర గోదావరి నదిలో బుధవారం భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. గంగమ్మ, గౌరమ్మకు పూజలు చేశారు.



కలెక్టర్‌కు సన్మానం

మెట్‌పల్లి: ఉత్తమ ఎన్నికల అధికారిగా ఎంపికైన భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ అనుదీప్‌ను టీఆర్ఎస్ నాయకులు సన్మానించారు.

గరిష్ఠం/కనిష్ఠం
31.0/16.0

వాతావరణం

వాతావరణం పొడిగా ఉంటుంది. పగటిపూట ఎండగా ఉంటుంది. సాయంత్రం చలితీవ్రత పెరిగే అవకాశం ఉంది.

పోలీసు బాస్‌ల బదిలీ

- కరీంనగర్ సీపీగా సుబ్బారాయుడు
- రామగుండంకు రెమా రాజేశ్వరి
- సిరిసిల్లకు అఖిల్‌మహాజన్
- జగిత్యాలకు భాస్కర్
- పెద్దపల్లి డీసీపీగా గైక్వాడ్ వైభవ్
- మంచిర్యాల డీసీపీగా కేకన్ సుధీర్



సుబ్బారాయుడు, రెమా రాజేశ్వరి, అఖిల్ మహాజన్, భాస్కర్, గైక్వాడ్ వైభవ్, కేకన్ సుధీర్

సాక్షిప్రతినిధి, కరీంనగర్: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పోలీసు బాస్‌లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కరీంనగర్ సీపీగా సుబ్బారాయుడును నియమించారు. ఇక్కడి సీపీ సత్యనారాయణను రాచకొండ జాయింట్ కమిషనర్‌గా బదిలీ చేశారు. రామగుండం సీపీగా రెమా రాజేశ్వరిని నియమితులయ్యారు. ఇక్కడి సీపీ చంద్రశేఖర్‌రెడ్డిని ఇటీవల ఐజీగా హైదాబాద్‌కు బదిలీ చేశారు. రామగుండం అడ్మిన్ డీసీపీ అఖిల్‌మహాజన్‌ను సిరిసిల్ల జిల్లా ఎస్పీగా నియమించారు. రాజన్నసిరిసిల్ల ఎస్పీ రాహుల్‌హెగ్డే హైదరాబాద్ ట్రాఫిక్‌కు బదిలీ అయ్యారు. పెద్దపల్లి ఇన్‌చార్జి డీసీపీ చెన్నూరి రూపేశ్‌ను హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్‌కు పంపారు. పెద్దపల్లి డీసీపీగా గైక్వాడ్ వైభవ్‌ను నియమించారు. జగిత్యాల ఎస్పీగా ఉన్న సింధూశర్మను టీఎస్ఎస్పీ మామునూరు(వరంగల్) క్యాంపునకు బదిలీ చేశారు. ఆమె స్థానంలో ఎ.భాస్కర్‌కు ఎస్పీగా పోస్టింగ్ ఇచ్చారు.

సంజయ్ వర్సెస్ శ్రావణి

జగిత్యాల బీఆర్ఎస్‌లో భగ్గుమన్న విభేదాలు

- వేధింపులు తాళలేక రాజీనామా: శ్రావణి
- ఆ ఆరోపణలతో సంబంధం లేదు: ఎమ్మెల్యే
- అవిశ్వాసానికి ముందే చైర్‌పర్సన్ రాజీనామా
- జగిత్యాల మున్సిపల్ రాజకీయ ఉత్కంఠకు తెర



నీకో దండం ఎమ్మెల్యే అంటూ రోదిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రావణి

సాక్షి ప్రతినిధి, కరీంనగర్/జగిత్యాల: జగిత్యాల మున్సిపల్ అవిశ్వాస డ్రామాకు తెరపడింది. వారంరోజులుగా నివురుగప్పిన నిప్పులా సాగుతున్న రాజకీయ ఉత్కంఠకు మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి రాజీనామాతో తెరపడింది. కౌన్సిల్‌లో తనకు వ్యతిరేకంగా 27 మంది కౌన్సిలర్లు తిరుగుబాటు చేయడం, ఎమ్మెల్యేతో విభేదాలు తారాస్థాయికి చేరడంతో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రావణి రాజీనామా చేశారు. మూడేళ్లపాటు ఆయన వేధింపులు మౌనంగా భరించిన తాను.. ఇక భరించడం తన వల్ల కాదని, అందుకే తప్పుకుంటానని విలేకరుల సమావేశంలో కన్నీటి పర్యంతమవడం ఒక్క జగిత్యాలలోనే కాదు.. రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ కాకరేపుతోంది. మంగళవారం జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్సీ రమణ సైతం చైర్‌పర్సన్‌తో సమావేశమయ్యారు. ఆ సమావేశంలో ఏం జరిగిందో ఏమో కానీ బుధవారం చైర్‌పర్సన్ శ్రావణి ఆకస్మికంగా సంచలన నిర్ణయం తీసుకున్నారు. తొలుత అంతా అవిశ్వాసానికి మొగ్గు చూపుతున్నారని అనుకున్నా.. శ్రావణి అందరి అంచనాలు తలకిందులు చేస్తూ.. రాజీనామా చేయడం జిల్లా రాజకీయాల్లో సంచలనం రేపింది.

20 గంటల్లోనే మారిన పరిణామాలు..!

అవిశ్వాసం పెట్టాలని కౌన్సిలర్లు ఇచ్చిన లేఖలు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్.. జిల్లా మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. ఇదేవిషయంపై మంగళవారం సాయంత్రం 6 గంటల సమయంలో జగిత్యాలలోని పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్సీ రమణ, చైర్‌పర్సన్ భోగ శ్రావణితో సమావేశమయ్యారు. ఎన్నికలు రాబోతున్న తరుణంలో అవిశ్వాసాలు కూడదని పైనుంచి అధిష్టానం వారించినట్లు చర్చ జరిగినట్లు సమాచారం. ఈ మొత్తం వ్యవహారం టీకప్పులో తుపానుగా సమసిపోతుందని అంతా భావించారు. ఈ తరుణంలో బుధవారం మధ్యాహ్నానికి పరిస్థితులు తారుమారయ్యాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి బుధవారం ఉదయం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్సీ రమణతో సమావేశమవడం, ఆ వెంటనే మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఎమ్మెల్యేపై తీవ్ర ఆరోపణలు చేస్తూ రాజీనామా చేయడం జగిత్యాలలో చర్చనీయాంశంగా మారింది. కేవలం 20 గంటల వ్యవధిలో జిల్లా రాజకీయాలు పూర్తిగా మారిపోయాయి.

అధిష్టానం వైపే అందరి చూపు..!

బుధవారం చైర్‌పర్సన్ శ్రావణి తన పదవికి రాజీనామా చేస్తూ లేఖ రాయడంతో అందరి చూపు అధిష్టానం వైపే మళ్లింది. రాజీనామాకు ముందు శ్రావణి జిల్లా మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే, కౌన్సిలర్లకు తన నిర్ణయాన్ని తెలియజేశారా? లేక ఆమె ఆకస్మికంగా నిర్ణయం తీసుకున్నారా? అన్న విషయంలో ఇంకా స్పష్టత రాలేదు. ఈ నేపథ్యంలో శ్రావణి రాజీనామా ఆమోదం పొందుతుందా? లేక వీరిద్దరి మధ్య సయోధ్య కుదిర్చేందుకు చొరవ తీసుకుంటుందా? అన్న విషయంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

శ్రావణి వ్యూహాత్మక దాడి..!

భోగ శ్రావణి జగిత్యాల జిల్లా ఎమ్మెల్యేపై చేసిన ఆరోపణలు తీవ్ర సంచలనం రేపుతున్నాయి. ఎమ్మెల్సీ కవిత ఆశీస్సులతో చైర్‌పర్సన్ అయ్యాననే అక్కసుతో మూడేళ్లుగా వేధిస్తున్నారని బహిరంగంగానే మండిపడ్డారు. తనను పదవిలో కొనసాగించడం ఆయనకు ఇష్టం లేకనే కౌన్సెలర్లను ఇంటికి పిలిపించి బెదిరించారన్నారు. తనకు వ్యతిరేకంగా జరుగుతున్న అవిశ్వాసాన్ని తట్టుకోలేక మనస్తాపంతో రాజీనామా చేస్తున్నాని శ్రావణి చెప్పారు. ఓవైపు మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవితల ఆశీస్సులు ఉన్నాయని తెలిసే తనపై ఎమ్మెల్యే వేధింపులకు పాల్పడటం బీఆర్ఎస్ పార్టీలో కొత్త చర్చకు దారితీసింది. బీసీ మహిళను అయినందుకే తనను హేళన చేశారని, అయినా కేటీఆర్, కవితల కోసం ఇంతకాలం భరించానని వివరించారు. ఈ విషయంలో శ్రావణి తాను పార్టీకి వ్యతిరేకం కాదని, అధిష్టానం కూడా తన వెంటే ఉందని, కేవలం ఎమ్మెల్యే వేధింపులు భరించలేకనే తాను పదవిని వీడుతున్నానని వ్యూహాతక్మకంగా చెప్పకనే చెప్పారు. అయితే.. శ్రావణి రాజీనామా వ్యవహారంతో తనకెలాంటి సంబంధం లేదని ఎమ్మెల్యే స్పష్టంచేయడం పార్టీ అభిమానుల్లో గందరగోళానికి దారితీసింది.

రాజీనామాతో ఉలిక్కిపాటు!

రాజీనామా చేస్తూ చైర్‌పర్సన్ భోగ శ్రావణి కలెక్టర్‌కు లేఖ పంపించడంతో అంతా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. పదవి నుంచి దిగే అవకాశాలు లేకున్నా రాజీనామా చేయడంతో ఈ అంశం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. దీని వెనుక ఏవైనా రాజకీయ వ్యూహం ఉందా, లేక పార్టీలో ఇమడలేకనే రాజీనామా చేశారా? అన్న విషయంలో జిల్లా బీఆర్ఎస్ పార్టీలో జోరుగా చర్చ నడుస్తోంది.



రాజీనామా లేఖ

సింపతి కోసమే ఏడ్పు!



మాట్లాడుతున్న కౌన్సిలర్లు

జగిత్యాల: బీఆర్ఎస్‌కు చెందిన మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నారని, అందుకోసమే బీజేపీలోకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, ఈవిషయాన్ని ఆదినుంచీ తాము చెబుతున్నామని పలువురు కౌన్సిలర్లు ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే టికెట్ కోసం బీజేపీ అగ్రనాయకులతో శ్రావణి మంతనాలు జరిపారని అన్నారు. ఒకవైపు ఆమె భర్త, మరోవైపు ఆమె మామ బల్దియా పాలనలో ఆధిపత్యం కొనసాగిస్తున్నారని ధ్వజమెత్తారు. బల్దియాలో పార్టీని అప్రతిష్టపాలు చేసి.. ఎమ్మెల్యేపై అనవసర ఆరోపణలు చేస్తూ.. రాజీనామాకు పూనుకున్నారని మండిపడ్డారు. ఆమె దొంగ ఏడ్పు సింపతి కోసమేనని విమర్శించారు. ఆమె రాజీనామా వెనుక ఎంపీ ఉన్నారని ఆరోపించారు. మీడియా కంటే ముందే ఎంపీ అర్వింద్ అధికారిక ఫేస్‌బుక్‌లో లైవ్ ఎందుకు వస్తుందని వారు ప్రశ్నించారు. భోగ శ్రావణి బీజేపీలోకి వెళ్తే బీఆర్ఎస్‌కు వచ్చే నష్టం ఏమీ లేదని వారు పేర్కొన్నారు. పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

నేడు ధర్మపురిలో వసంత పంచమి వేడుకలు

ధర్మపురి: ధర్మపురి శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో గురువారం వసంత పంచమి వేడుకలు నిర్వహిస్తామని ఆలయ ఈవో శ్రీనివాస్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఏర్పాట్లు పూర్తిచేశామని ఆయన పేర్కొన్నారు.

దేశానికి అన్నం పెట్టే స్థాయిలో తెలంగాణ



జగిత్యాలరూరల్: దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ చేరుకుందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత అన్నారు. పొలాస గ్రామంలో చేపట్టిన 100 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ఎరువుల గోదాము, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఎంపీపీ పాలెపు రాజేంద్రప్రసాద్, సింగిల్‌విండో చైర్మన్ మహిపాల్‌రెడ్డి, సర్పంచ్ భారతి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నక్కల రాధ పాల్గొన్నారు.

జైలు జీవితం ఓ గుణపాఠం



జగిత్యాలజోన్: ఖైదీలకు జైలు జీవితం ఓ గుణపాఠం కావాలని జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి, సబ్ జడ్జి ప్రసాద్ అన్నారు. జగిత్యాల స్పెషల్ సబ్ జైలులో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ, తెలిసో, తెలియకో తప్పులు చేసి జైలుకు వచ్చారని, సత్ప్రవర్తనతో బయటి ప్రపంచంలోకి వెళ్లాలని సూచించారు. న్యాయవాదిని నియమించుకునే స్థోమతలేని వారికి న్యాయ సేవా సంస్థ ద్వారా ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని చెప్పారు. జైలర్ మొగిలేశ్, హెడ్‌వార్డర్ మజారొద్దీన్, వార్డర్లు నరేశ్, శ్రీనివాస్, రవీందర్, శేషగిరి పాల్గొన్నారు.

కంటి వెలుగు కేంద్రం తనిఖీ

కథలాపూర్(వేములవాడ): దూలూర్ గ్రామంలో చేపట్టిన కంటివెలుగు కేంద్రాన్ని జిల్లా వైద్య శాఖ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ సమియొద్దీన్ బుధవారం తనిఖీ చేశారు. ఇప్పటిదాకా 762 మందిని పరీక్షించి 87 మందికి రీడింగ్ గ్లాసులు అందించామని తెలిపారు. వైద్యాధికారి సురేంద్ర, సూపర్‌వైజర్ రామ్మోహన్ పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగు పర్చాలి

జగిత్యాల: జిల్లా కేంద్రంలో పారిశుధ్యం మెరుగుపర్చాలని అదనపు కలెక్టర్ మకరంద్ సూచించారు. బుధవారం 42వ వార్డులో డ్రైనేజీలు, శానిటేషన్ పనులను పరిశీలించారు. టవర్ సర్కిల్ నుంచి గంగనాల వరకు పూర్తిస్థాయిలో శానిటేషన్ చేయాలని ఆదేశించారు.

గణకీర్తి

ఉమ్మడి కరీంనగర్ జిల్లావాసులు వివిధ రంగాల్లో దేశభక్తి చాటుతున్నారు. స్వాతంత్య్ర, గణతంత్ర, రాష్ట్ర అవతరణ దినోత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన నేతన్నలు జాతీయ జెండాలు తయారు చేస్తుండగా.. ఆ త్రివర్ణ పతాకాలు దేశవ్యాప్తంగా రెపరెపలాడుతున్నాయి. పలువురు సైన్యంలో చేరి దేశాన్ని కంటికి రెప్పలా కాపాడుతుండగా.. నేటి యువతరం సైతం దేశ సేవ చేసేందుకు ఆసక్తి చూపుతోంది. పలు గ్రామాల్లో నిత్య జనగణమన కార్యక్రమం నిర్వహిస్తూ ప్రజల్లో భేదాభిప్రాయాలు లేకుండా చైతన్యం నింపుతున్నారు. విద్యార్థులు, యువత రాజ్యాంగంపై అవగాహన పెంచుకుంటూ ముందుకు సాగుతున్నారు. నేడు గణతంత్ర దినోత్సవం సందర్భంగా కథనం..

దేశభక్తి చాటుతున్న ఉమ్మడి జిల్లావాసులు

- స్వాతంత్య్ర, గణతంత్ర వేడుకలకు నేతన్నల జెండా తయారీ
- దేశ సేవలో తరిస్తున్న పలువురు సైనికులు
- పలు చోట్ల నిత్య జనగణమనతో ప్రజల్లో చైతన్యం
- రాజ్యాంగంపై అవగాహన పెంచుకుంటున్న యువత
- నేడు గణతంత్ర దినోత్సవం



జగిత్యాల కలెక్టరేట్ ఎదుట రిహార్సల్స్ చేస్తున్న పోలీసులు

ముందే ఆర్డర్లు వస్తాయి



జాతీయ జెండాల ఆర్డర్లు ముందే వస్తాయి. నెల రోజుల కిందటే చాలా జెండాలను సరఫరా చేశాం. సిరిసిల్లలో తయారయ్యే జెండాలు దేశవ్యాప్తంగా సరఫరా అవుతాయి. గత జూలైలో ఐదు లక్షల జెండాలు సరఫరా చేశాను. ఏడాది పొడవునా ఏదో జెండాల ఆర్డర్లు వస్తుంటాయి. – ద్యావనపల్లి మురళి, వ్యాపారి, సిరిసిల్ల

నిత్యజనగణమన స్ఫూర్తి

- కట్లకుంటలో 1,891 రోజులు పూర్తి



కట్లకుంటలో నిత్య జనగణమన

కోరుట్ల/మేడిపల్లి: గణతంత్ర స్ఫూర్తి.. నిత్యజనగణమన రూపంలో మేడిపల్లి మండలం కట్లకుంటలో 1,891 రోజులుగా కొనసాగుతోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో సీఐ ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నిత్యజనగణమన ఆదర్శంగా తీసుకున్న కట్లకుంట్ల గ్రామానికి చెందిన భారత్ యూత్ ఆధ్వర్యంలో 2017 నవంబర్ 21న ప్రారంభించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు నిత్య జనగణమన కార్యక్రమం రోజూ ఉదయం 9 గంటలకు కొనసాగుతోంది. మొదట భారత్ యూత్ ఆధ్వర్యంలో కొనసాగిన కార్యక్రమం ప్రస్తుతం గ్రామస్తులందరీ భాగస్వామ్యంతో విజయవంతగా సాగుతోంది. గణతంత్ర స్ఫూర్తిని విడవకుండా గ్రామస్తులు లాక్‌డౌన్ సమయంలోనూ కొనసాగించడం విశేషం. నిత్య జనగణమనకు 2వేల రోజులు పూర్తయిన రోజున ప్రముఖులను ఆహ్వానించి భారీ ఎత్తున కార్యక్రమం నిర్వహిస్తామని సర్పంచ్ గడ్డం నారాయణరెడ్డి, నిత్య జనగణమన ఇన్‌చార్జి నందు తెలిపారు.

నేతన్నల ‘జెండా’ వందనం!



జెండాలు కట్ చేస్తున్న మహిళలు

సిరిసిల్ల: వస్త్రోత్పత్తి ఖిల్లా.. సిరిసిల్ల. ఇక్కడ ఉత్పత్తి అయ్యే బట్టతో జాతీయ జెండాలు(త్రివర్ణ పతాకాలు) తయారవుతున్నాయి. జాతీయ జెండాలు తయారు చేస్తున్న నేతన్నలకు ఉపాధి మెండుగా ఉంటుంది. సిరిసిల్లలో ఉత్పత్తి అయిన వస్త్రాన్ని ప్రాసెసింగ్ చేసి.. మూడు రంగుల్లో ప్రింటింగ్ చేయిస్తారు. ఆ బట్టను జెండాల సైజును బట్టి మిషన్‌పై మహిళలు కుడుతారు. ఎగుర వేసేందుకు సిద్ధంగా ఉన్న జెండాలను ఎగుమతి చేస్తారు.

కలిసొచ్చిన ‘స్వాతంత్య్ర’ సంబురాలు

దేశానికి స్వాతంత్య్రం వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా దేశభక్తిని ద్విగుణీకృతం చేసేలా.. మహనీయుల త్యాగాలను నేటి తరానికి తెలిపేలా ప్రతీ ఇంటిపై జాతీయ జెండాలను ఎగుర వేయాలని ఇటీవల ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో సిరిసిల్ల నేతన్నలకు చేతినిండా పనిదొరికింది. 2022 ఆగస్టు 15వ తేదీకి నెల రోజుల ముందే జాతీయ జెండాల ఆర్డర్లు రావడంతో ఉపాధి లభించింది. రాష్ట్ర వ్యాప్తంగా పక్షం రోజులపాటు స్వాతంత్య్ర వజ్రోత్సవ ద్విసప్తాహ కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం 1.20 కోట్ల జాతీయ జెండాలను కొనుగోలు చేసింది. ఒక్కో జెండా సైజును బట్టి రూ.50 నుంచి రూ.200 వరకు అమ్ముతారు. మహిళలు జెండాలు కుడుతూ.. కట్ చేస్తూ.. ప్యాకింగ్ చేస్తూ.. ఉపాధి పొందుతున్నారు.

భారీ తిరంగా ర్యాలీ

కరీంనగర్: ఏబీవీపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం భారీ జాతీయ జెండాతో (370 మీటర్లు) కోర్టు చౌరస్తా నుంచి రఘునందన్ విగ్రహం వరకు దాదాపు 1,200 మంది విద్యార్థులతో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఏబీవీపీ పూర్వ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాచకొండ గిరిబాబు, జాతీయ కార్యవర్గ సభ్యులు రాజు సాగర్ ర్యాలీ ప్రారంభించారు. కుల, మత, లింగ వర్ణ వివక్ష లేకుండా ప్రజలందరికీ ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో కల్పించారని, ప్రతీ పౌరుడు హక్కులను ఉపయోగించుకుంటూ, బాధ్యతలను విస్మరించకుండా దేశసేవకు, దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. గణతంత్ర దినోత్సవం అంటే కేవలం జెండా ఆవిష్కరణ చేసి మిఠాయి తినడం కాదని, రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవం కుల, మత, వర్ణ, ప్రాంత భేదాలు లేకుండా ప్రతీ పౌరుడు నిర్వహించుకునే పెద్ద జెండా పండుగ అన్నారు. జిల్లా సంఘటన కార్యదర్శి దేవేందర్, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ మల్యాల రాకేష్, పూసాల విష్ణు, బామండ్ల నందు, ప్రవళిక, చందన, శ్రీవర్ధన్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటుహక్కుపై అవగాహన అవసరం



ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ రవి

జగిత్యాల: ఓటుహక్కుపై ప్రతిఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ రవి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా సమీక్ష సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ, 18 ఏళ్ల వయసు నిండిన ప్రతిఒక్కరూ జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. రాజ్యాంగం కల్పించిన హక్కు అని, దీని గురించి వివరించాలని సూచించారు. కాలేజీలు, యూనివర్సిటీల్లో ప్రచారం కల్పించాలని చెప్పారు. ఓటరు కార్డు ఉద్యోగాలకు, లైసెన్స్‌లకు తప్పనిసరి అవసరం ఉంటుందని, ప్రస్తుతం ఒక సంవత్సరంలో నాలుగుసార్లు ఓటరుగా పేరు నమోదు చేస్తున్నామని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి వీరయ్య, అదనపు కలెక్టర్లు మకరంద్, లత, ఆర్డీవో మాధురి పాల్గొన్నారు.

అటవీ ప్రాంతాల్లో కొండముచ్చులు




అటవీప్రాంతంలో కనిపించిన కొండముచ్చులు

సారంగాపూర్(జగిత్యాల): అటవీ ప్రాంతాల్లో కొండముచ్చులు కనిపిస్తున్నాయి. అటవీ సమీప గ్రామాల్లో కోతుల సంఖ్య విపరీతంగా పెరిగిపోవడం, పంటలు ధ్వంసం చేయడం, ఇళ్లలోకి చేరి నానాహంగామా చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీటికోసం గ్రామాల్లో మంకీఫుడ్ కోర్టులు ఏర్పాటు చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. కానీ, అటవీ ప్రాంతాల్లో కొన్నిరోజులుగా దాదాపు 50వరకు కొండ ముచ్చులు దర్శనమిస్తున్నాయి. తద్వారా సమీప గ్రామాల్లోకి కోతులు వచ్చే అవకాశం లేదని భావిస్తున్నారు. అయితే, కొండముచ్చులకు ఎలాంటి ప్రాణహాని జరగకుండా వేటగాళ్లను కట్టడి చేయాలని అటవీశాఖ సెక్షన్ అధికారి మహేశ్ గ్రామస్తులకు సూచించారు.

కోటిలింగాలలో నవల ఆవిష్కరణ

వెల్గటూర్(ధర్మపురి): శాతవాహన కాలంనాటి చారిత్రక విశేషాలు, సంస్కృతి, చరిత్రపై ప్రచురితమైన నవలను బుధవారం శాతవాహనుల తొలి రాజధాని కోటిలింగాల క్షేత్రంలో మాజీ ఎమ్మెల్సీ సంతోష్‌కుమార్ ఆవిష్కరించారు. నవలా రచయిత సరిపల్లి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మహా జనపథాల్లో ఒకటైన దక్షిణ జనపథం అగ్రభాగాన ఉన్న అశ్మక రాజ్యం రాజధాని కోటిలింగాల అని, ప్రథమ నందుడు అశ్మక రాజ్యంపై దండెత్తి కోటిలింగాలను నాశనం చేశాడన్నారు. కోటిలింగాల చరిత్రపై అనేక పరిశోధనలు చేశామన్నారు. అంతగొప్ప చరిత్ర కలిగిన శాతవాహనుల గురించి ప్రపంచానికి తెలియజేయాలని నిర్ణయించామన్నారు. అందుకే ఈ చరిత్రను ఆమ్రపాలి, అమ్మడు, కడలివెన్నెల, వధూటిగా నాలుగు విభాగాల నవలలుగా రాసినట్లు ఆయన చెప్పారు. పలువురు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్లలో విద్యార్థుల ర్యాలీ



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

కోరుట్ల: పట్టణంలోని జాతీయ రహదారిపై ఏబీవీపీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం 300 మీటర్ల పొడువుతో ఉన్న జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ నిర్వహించారు. నందీచౌరస్తా నుంచి కార్గిల్ చౌరస్తా మీదుగా బస్టాండ్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా విస్తారక్ నవీన్, నాయకులు రాపాక సాయికుమార్, మాడవేని సునీల్, పవన్, సంజీవ్,రాజు, తరుణ్, ప్రణయ్, ఆదిత్య, వినయ్, సూరజ్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఆస్తినష్టం వ్యవహారంపై కేసు

మెట్‌పల్లి(కోరుట్ల): పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆస్తి నష్టం వ్యవహారంపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శ్యామ్‌రాజ్ బుధవారం తెలిపారు. ఈ నెల 19న గుర్తు తెలియని వ్యక్తులు బెంచీలతో పాటు సైన్స్ ఫేర్‌కు సంబంధించిన ప్రాజెక్టులను దగ్ధం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

వ్యక్తి అదృశ్యం

మెట్‌పల్లి(కోరుట్ల): పట్టణంలోని చైతన్యనగర్‌కు చెందిన బెజ్జారపు రఘు(43) అదృశ్యం కాగా.. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శ్యామ్‌రాజ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మంగళవారం రాత్రి ఇంటినుంచి బయటకు వెళ్లిన రఘు.. తిరిగి రాలేదు. బుధవారం ఉదయం వరకూ ఎదురుచూసిన కుటుంబ సభ్యులు.. ఆ తర్వాత పలుచోట్ల వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. దీనిపై తండ్రి రమణయ్య ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

దళితబంధు దరఖాస్తులు ఆన్‌లైన్‌లో తీసుకోవాలి

కరీంనగర్: దళిత బంధు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) ఆధ్వర్యంలో నాయకులు బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. సంఘం జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు పథకంలో అర్హులకు లబ్ధి చేకూరాలంటే ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించాలన్నారు. సర్కారు గతంలో నియోజకవర్గానికి 500 మందికి ఇస్తామని ప్రకటించిందని ప్రస్తుతం కేవలం 200 మందికే ఇస్తామనడం సరికాదన్నారు. ప్రతీ నియోజకవర్గంలో 1,500 మందికి ఇవ్వాలని కోరారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొంపల్లి సాగర్, నగర కార్యదర్శి గాజుల కనకరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు కొల్లాపూర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

పిట్టల కులస్తులకు సర్టిఫికెట్లు

- ఫలించిన దశాబ్దాల పోరాటం
- తహసీల్దార్ చొరవతో సమస్యకు పరిష్కారం


కులధ్రువీకరణ పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి(కోరుట్ల): వారంతా పిట్టల/నక్కల కులస్తులు. మూడు దశాబ్దాల క్రితం మెట్‌పల్లికి వలస వచ్చారు. కోర్టు సమీపంలోని ఎస్సారెస్పీ స్థలాల్లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారు. కూలీ పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. ఇక్కడే స్థిర పడ్డ వారికి కుల ధ్రువీకరణ పత్రాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎస్టీ జాబితాలో ఉన్న ఆ కులస్తులు ఈ ప్రాంతంలో మరెవరూ లేకపోవడంతో వారికి సర్టిఫికెట్ల జారీవిషయంలో రెవెన్యూ అధికారులు విముఖత ప్రదర్శించారు. మరోవైపు.. సర్టిఫికెట్ల కోసం ఆ కులస్తులు పోరాటాలకు దిగారు. ప్రజాప్రతినిధులను కలిసి వినతిపత్రాలు అందజేశారు. అయినా సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. కొన్నాళ్ల క్రితం తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణ దృష్టికి కుల సంఘం పెద్దలు ఈ సమస్యను తీసుకువెళ్లారు. సర్టిఫికెట్లు లేక తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు, జరుగుతున్న నష్టంపై ఆయనకు వివరించారు. తహసీల్దార్ స్పందించి క్షేత్ర స్థాయిలో విచారణ జరిపారు. పిట్టల/నక్కల కులస్తులను ఎస్టీలుగా నిర్ధారించారు. ఈ మేరకు బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు చేతుల మీదుగా పలువురికి కుల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న తమకు తహసీల్దార్ చొరవతో ఊరట కలిగిందని పిట్టల/నక్కల కులస్తులు హర్షం వ్యక్తం చేశారు.

సంతోషంగా ఉంది



కుల ధ్రువీకరణ పత్రాలు అందక చాలాకాలంగా ఇబ్బందులు పడుతున్నాం. ఎన్నోసార్లు ఆందోళనలు చేశాం. అయినా అధికారులు ఇవ్వలేదు. ప్రస్తుతం సర్టిఫికెట్లు అందజేయడం సంతోషంగా ఉంది. ఇందుకు కృషి చేసిన ఎమ్మెల్యే, తహసీల్దార్‌కు కృతజ్ఞతలు.

– కృష్ణ, పిట్టల కులస్తుడు

నష్టపోతున్నారు



పిట్టల/నక్కల కులస్తులు ధ్రువీకరణ పత్రాలు లేక ప్రభుత్వ పథకాలు పొందలేకపోతున్నారు. వారిపిల్లలు విద్యాపరంగా ఇబ్బందులు పడుతున్నారు. వీటిని నా దృష్టికి తీసుకొచ్చారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి కుల ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని నిర్ణయం తీసుకున్నాం. తొలుత కొందరికి అందజేశాం. స్థానికంగా 130 వరకు కుటుంబాలు ఉన్నాయి. వీరిలో అవసరమైన వారందరికీ పత్రాలు జారీచేస్తాం.

– సత్యనారాయణ, తహసీల్దార్

బ్లేడ్‌తో గొంతు కోసుకున్న తల్లీకూతురు

- అప్పుల బాధ భరించలేక అఘాయిత్యం
- ఇద్దరి పరిస్థితి విషమం


లక్ష్మి


మహేశ్వరి

వెల్గటూర్(ధర్మపురి): తమ కుటుంబానికి ఎవరో క్షుద్ర పూజలు చేసి, ఇబ్బందులకు గురిచేస్తున్నారన్న మనోవేదనతో తల్లీకూతురు బ్లేడ్‌తో గొంతుకోసుకొని, ఆత్మహత్యకు యత్నించారు. ఈ సంఘటన జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని గుల్లకోటలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గుల్లకోటకు చెందిన బొల్లి నర్సయ్య 20 ఏళ్ల క్రితం ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లి, ఇటీవలే స్వగ్రామం వచ్చాడు. ఆయన భార్య లక్ష్మి, కూతురు మహేశ్వరి తమ కుటుంబానికి ఎవరో క్షుద్ర పూజలు చేశారని, వాటికి నివారణ కోసం ఇంట్లో క్షుద్ర పూజలు చేయించారు. ఇందుకోసం అప్పు చేసి, చాలా డబ్బు ఖర్చు చేశారు. అంతే కాదు.. ఇరుగుపొరుగు వారితోనూ సఖ్యతగా ఉండటం లేదు. ఇంతచేసినా వారికి మంచి జరగడం లేదని మానసిక వేదనకు గురవుతున్నారు. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో బ్లేడుతో గొంతు, చేతులపై కోసుకున్నారు. గమనించిన స్థానికులు 108 వాహనంలో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లక్ష్మి చికిత్స పొందుతుండగా, మహేశ్వరిని కరీంనగర్‌లోని మరో ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఇద్దరి పరిస్థితి విషమంగానే ఉందని డాక్టర్లు తెలిపారు. మానసిక పరిస్థితి బాగా లేకపోవడం, అప్పుల బాధ భరించలేక తన భార్య, కూతురు ఆత్మహత్యాయత్నం చేశారని నర్సయ్య తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు ప్రారంభించారు.

నేరాల్లో శిక్షల శాతం పెంచండి

- రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్
- వివిధ విభాగాల పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్


వీసీలో పాల్గొన్న సీపీ సత్యనారాయణ

కరీంనగర్‌క్రైం: వివిధ నేరాల్లో శిక్షల శాతం పెంచాలని, రాష్ట్రంలోని అన్ని స్థాయిలకు చెందిన పోలీసులు సమర్థంగా పనిచేస్తూ పోలీసు శాఖ ప్రతిష్టను పెంపొందించేందుకు కృషి చేయాలని రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ అన్నారు. బుధవారం రాష్ట్రంలోని వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు, కమిషనర్లు, జిల్లాలకు చెందిన ఎస్పీలు, ఇతర అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతీ కేసును నిర్ణీత గడువులోగా నాణ్యతాప్రమాణాలతో దర్యాప్తు చేసి, న్యాయస్థానాల్లో చార్జిషీట్ దాఖలు చేయాలని చెప్పారు. పోలీస్ అధికారులు, సిబ్బంది సర్వీస్ వివరాల డాటా హెచ్‌ఆర్‌ఎంఎస్‌లో వంద శాతం పూర్తి కావాలని పేర్కొన్నారు. నేరాల నియంత్రణ, ఛేదన కోసం నిరంతరం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రిసెప్షన్, క్రైం వర్టికల్, టెక్ టీం, స్టేషన్ రైటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ విభాగాల్లో విధులు నిర్వహించే అధికారులకు, సిబ్బందికి తరచూ శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు.

13 విభాగాల్లో ప్రథమ స్థానంలో కరీంనగర్

పోలీస్‌స్టేషన్లకు చెందిన వివిధ విభాగాల్లో కరీంనగర్ కమిషనరేట్ గత 6 నెలలుగా రాష్ట్రంలో క్లస్టర్–2 విభాగంలో ప్రథమ స్థానంలో కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు 13 విభాగాల్లో ప్రథమ స్థానంలో ఉంది. పోలీస్ కమిషనర్ వి.సత్యనారాయణ, ఏసీపీలు తుల శ్రీనివాసరావు, కరుణాకర్‌రావు, విజయ్‌కుమార్, వెంకటరెడ్డి, సత్యనారాయణ, కాశయ్య, శ్రీనివాస్, ప్రతాప్, ఎస్బీఐ జి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తల్వార్‌తో తిరిగేందుకు అనుమతినిచ్చారా?

- సీపీకి డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ ప్రశ్న


మాట్లాడుతున్న సత్యనారాయణ

శంకరపట్నం(మానకొండూర్): తల్వార్‌తో తిరిగేందుకు జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డికి పోలీస్ కమిషనర్ అనుమతినిచ్చారా అని డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ ప్రశ్నించారు. కేశవపట్నంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పుట్టినరోజు వేడుకలు ఫంక్షన్‌హాల్, ఇంట్లో జరుపుకుంటారని రోడ్డుపై డీజే పెట్టి, తల్వార్‌తో ర్యాలీ తీస్తుంటే ప్రజలు భయాందోనకు గురయ్యారని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీల సభలు, ర్యాలీలకు అనుమతి తీసుకోవాలని చెప్పే పోలీసులు దీనికి ఏం సమాధానం చెబుతారన్నారు. ర్యాలీలో కాంగ్రెస్ నాయకుడు తిరుపతి కారు అద్దాలు ధ్వంసం చేసి, 24 గంటలు గడిచినా కేసు నమోదు చేయలేదని తెలిపారు. దాడి చేసిన వ్యక్తులను పట్టుకొని, కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఇలా దాడులు చేస్తే ఒక్కరూ రోడ్లమీద తిరిగేవారు కాదన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు బసవయ్య, నాయకులు పాల్గొన్నారు.

‘టీచర్లకు సెలవుల రద్దు సరికాదు’

కరీంనగర్: టీచర్లకు సెలవుల రద్దు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు యంసాని ఉమారాణి, ప్రధాన కార్యదర్శి తూ ముల తిరుపతిలు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరి ష్కారం కోసం ఉద్యమం చేపడుతూ టీచర్లు సెలవులు పెట్టి, హైదరాబాద్ వస్తున్నారని తెలిపారు. వారిని అడ్డుకునేందుకు సెలవులు రద్దు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని గానీ ఉద్యమాన్ని అడ్డుకోవాలని చూడటం సరికాదన్నారు.

‘జ్యోతిష్మతి’లో జాతీయ ఓటరు దినోత్సవం


అవగాహన కల్పిస్తున్న విశ్వప్రకాశ్‌బాబు

తిమ్మాపూర్(మానకొండూర్): మండల కేంద్రంలోని జ్యోతిష్మతి ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 13వ జాతీయ ఓటరు దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ట్రిపుల్‌ఈ హెచ్‌వోడీ గడ్డం శ్రీధర్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ విశ్వప్రకాశ్ బాబులు మాట్లాడుతూ.. ఓటు పవిత్రమైనదని తెలిపారు. సామాన్యుడు మొదలుకొని కోటీశ్వరుడి వరకు ఓటుహక్కు సమానమేనని పేర్కొన్నారు. మంచి నాయకున్ని ఎన్నుకుంటే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతీ విద్యార్థి ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు, ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు ఓటు ప్రాధాన్యతను వివరించారు.

ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధం


పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న పోలీసులు

జగిత్యాలరూరల్: ప్రజాస్వామ్యంలో ఓటే ఆయుధమని ఏవో అమర్‌నాథ్ అన్నారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో బుధవారం జాతీయ ఓటరు దినోత్సవం ప్రతిజ్ఞ చేశారు. ఆయన మాట్లాడుతూ దేశపౌరులు ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ నవీన్, ఆర్ఎస్సై దినేశ్ పాల్గొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ ఓటరు హక్కు దినోత్సవం ప్రతిజ్ఞ చేశారు. ఎంపీపీ రాజేంద్రప్రసాద్, ఎంపీడీవో రాజేశ్వరి, ఎంపీవో రవిబాబు, సూపరింటెండెంట్ గంగాధర్ పాల్గొన్నారు.

శునకాలు, కోతులకు కు.ని. శస్త్రచికిత్సలు చేయండి

- కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్



కరీంనగర్ అర్బన్: జంతు పక్షోత్సవాల్లో భాగంగా బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పశువైద్య శాఖ, ఎస్‌పీసీఏ, జిల్లా జంతు హింస ని వారణ సంఘం అధికారులతో కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ సమావేశం నిర్వహించారు. నగరాల్లో విచ్చలవిడిగా తిరిగే శునకాలు, కోతులు, పందులకు కు.ని. శస్త్రచికిత్సలు చేయాలన్నారు. పౌల్ట్రీ ఫారాల ద్వారా వ్యాధులు సంక్రమించకుండా జాగ్రత్తలు తీసుకోవా లని సూచించారు. నగరంలోని ప్రైవేట్ వెటర్నరీ హా స్పిటల్స్ వారు ఎస్‌పీసీఏలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. పశు సంవర్ధక శాఖ జేడీ నరేందర్ జంతువు ల చట్టాలు, హక్కులపై పవర్ పాయింట్ ప్రజెంటేష న్ ఇచ్చారు. జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగర్వా ల్, జీవీ శ్యాంప్రసాద్ లాల్, ట్రైనీ కలెక్టర్ లెనిన్ వా త్సల్ టోప్పో, ఆర్డీవోలు ఆనంద్ కుమార్, హరిసింగ్, కమిషనర్ సేవ ఇస్లావత్ తదితరులున్నారు.

‘చీకటిపువ్వు’ నాటికకు ద్వితీయ బహుమతి

కరీంనగర్ కల్చరల్: గుంటూరు జిల్లా తక్కెళ్లపాడులో ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు ఉభయ తెలుగు రాష్ట్రాల నాటికల పోటీలు జ రిగాయి. కరీంనగర్ చైతన్య కళాభారతి వారు ప్రదర్శించిన ‘చీకటిపువ్వు’ నాటికకు ద్వితీయ ఉత్తమ ప్రదర్శన, ఉత్తమ నటి లహరి, ద్వితీ య ఉత్తమ రచన పరమాత్ముని శివరాం, ద్వితీ య ఉత్తమ రంగాలంకరణ కేదారి నాగు బహుమతులు గెలుచుకున్నారు. నటీనటులు కొత్తకొండ సత్యనారాయణ, శివరాంరెడ్డి, లహరి, శివరాం అద్భుతంగా ప్రదర్శన ఇచ్చారు.

అర్బన్ బ్యాంకు అభివృద్ధికి కృషి చేయాలి


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్

కరీంనగర్: అర్బన్ బ్యాంకు అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్, పీఐసీ చైర్మన్ జీవీ శ్యాంప్రసాద్‌లాల్ అన్నారు. బుధవారం నిర్వహించిన కరీంనగర్ బ్యాంకు పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంకు ఖాతాదారులకు, గౌరవ సభ్యులకు ముందస్తు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బంగారు ఆభరణాలపై ఒక గ్రాముకి రూ.3,700 చొప్పున రుణాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. 31 డిసెంబర్ 2022 వరకు బ్యాంకు స్థూల ఆదాయం రూ.1.86 కోట్లు వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. కార్యవర్గ సభ్యులు అర్ష మల్లేశం, దిండిగాల మహేశ్, కర్ర సూర్యశేఖర్, మున్ననూరి చంద్రశేఖర్, ఎడబోయిన శ్రీనివాస్‌రెడ్డి, జి.అంజయ్య, ఎస్.కిషన్‌రెడ్డి, ముఖ్య కార్య నిర్వహణాధికారి నునుగొండ శ్రీనివాస్, జగిత్యాల బ్రాంచి మేనేజర్ ఎలుక సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త నిబంధనలతో పోలీస్ అభ్యర్థులకు నష్టం

కరీంనగర్ కల్చరల్: పోలీస్ నియామకాల్లో అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలంటూ బీఎస్పీ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్‌ను ముట్టడించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డె సమ్మయ్య మాట్లాడుతూ.. పోలీస్ నియామకాల్లో గతంలో పురుషుల 5 ఈవెంట్స్‌లో ఏవైనా మూడు క్వాలిఫై అయినవారిని, మహిళలకు 3 ఈవెంట్స్‌లో ఏవైనా రెండు క్వాలిఫై అయిన వారిని మెయిన్స్‌కి అనుమతించారని తెలిపారు. ప్రస్తుతం కొత్త నిబంధనలు తీసుకువచ్చి, 3 ఈవెంట్స్ మాత్రమే పెట్టి, అన్నీ కచ్చితంగా క్వాలిఫై కావాలనడంతో అభ్యర్థులు నష్టపోయారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నల్లాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బండారి సదానందం, ప్రధాన కార్యదర్శి అక్కి బాలకిషన్, నాయకులు పాల్గొన్నారు.